ప్రజాశక్తి
శనివారం 8 జూన్ 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



దోర్నాలలో కురుస్తున్న వర్షం

మోస్తరు వర్షం

- పిడుగుపాటుతో ఒకరు మృతి
- మూడు గేదెలు కూడా..



పిడుగుపాటుకు మృతిచెందిన థామస్

ప్రజాశక్తి-యంత్రాంగం


జిల్లాలో పలు చోట్ల శుక్రవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షం పంటలకు ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పామూరులో పిడుగుపాటుకు గురై ఓ వ్యక్తి మృతిచెందారు. మూడు గేదెలు కూడా మృత్యువాతపడ్డాయి.

పామూరు: మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఉరువులు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఈ క్రమంలో చలంకూరు గ్రామంలో గంధం థామస్(55) ఇంటి ముందుకు ఉన్న చెట్లపై పిడుగు పడింది. అదే సమయంలో చెట్టు కింద ఉన్న థామస్, మూడు గేదెలు మృతిచెందాయి. ఇంటి యజమాని మృతి చెందడంతో కుటుంబసభ్యులు బోరున విలపించారు.

పెద్దదోర్నాల: మండల కేంద్రంతో పాటు చిన్నదోర్నాల, రామచంద్రకోట, ఐనముక్కల తదితర గ్రామాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. పశువుల కుంటలకు నీళ్లు వచ్చి చేరాయి. పొలాలు పదునయ్యాయి. రోడ్ల వెంట వర్షపు నీరు పారింది. ఉద్యాన పంటలకు కురిసిన వర్షం ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. కురిసిన వర్షంతో వ్యవసాయ పనులు మరింత ముమ్మరంగా జరుగుతాయంటున్నారు.

ఇంత ఘోర ఓటమా.?

- అభ్యర్థుల ఎదుట వైసిపి శ్రేణుల విస్మయం
- 'నన్ను చూసి ఓట్లేస్తారు' అన్న జగన్ అహంభావమే ముంచిందని ఆవేదన
- వాలంటీర్ల వ్యవస్థతోనూ పార్టీకి నష్టం జరిగిందని తేల్చిన పార్టీ నేతలు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

'ప్రభుత్వం రాదని అంచనా వేశాం గానీ.. ఇంత ఘోర ఓటమి పాలవుతామని కలలో కూడా అనుకోలేదు' అని వైసిపి శ్రేణుల్లో విస్మయం వ్యక్తమవుతోంది. ఇదే విషయాన్ని మండలస్థాయి నేతలు ఓడిపోయిన తమ పార్టీ అభ్యర్థుల ఎదుట చెప్పి వాపోతున్నారు. గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు అభ్యర్థులు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నారు. ఓటమి తర్వాత బయటకు వస్తున్నారు. పార్టీ కార్యాలయాలకు వెళ్లడానికి కూడా జంకుతున్నారు. మరీ అడ్రసు లేకుండా పోతే బాగుండదనే భావనతో కార్యకర్తలను కలుస్తున్నారు. ఎక్కడ విన్నా ఇదే మాట. ఇంత ఘోరంగా ఓడిపోతామనుకోలేదంటూ వాపోతున్నారు. తనను చూసి ఓటేస్తారన్న వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ అహంభావం కూడా కొంపముంచిందని చెబుతున్నారు. 'ఆయనేమైనా దేవుడా.?' అని ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు. వాలంటీర్ల వ్యవస్థ వల్ల పార్టీ క్షేత్రస్థాయిలో నిర్వీర్యమైందన్న చర్చ తీవ్రంగా సాగుతోంది. ప్రభుత్వ పథకాలు ఏవీధిలో ఎవరికి వస్తున్నాయో కూడా పార్టీ నేతలకు తెలియకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి, పార్టీ నేతలకు మధ్య సజీవ సంబంధాలు తెగిపోయాయని అంచనా వేస్తున్నారు. పార్టీ క్యాడర్‌ను వదిలేసి తనను చూసి ఓటేస్తారని.. ఆ భావనతో అభ్యర్థులను ఎడాపెడా ఎక్కడపడితే అక్కడకు పంపడం వల్ల కూడా నష్టపోయామని భావిస్తున్నారు. అభ్యర్థుల బదిలీల వ్యూహం పూర్తిగా బెడిసికొట్టింది. పక్క జిల్లాల నుంచి మంత్రిగా ఉన్న నాగార్జునను సంతనూతలపాడుకు తెచ్చి పోటీ చేయించగా భారీ ఓటమిని మూటగట్టుకున్నారు. ఆదిమూలపు సురేష్ వైపాలెం నుంచి కొండపికి రాగా ఇక్కడా అదే పరిస్థితి తప్పలేదు. ఇక్కడ నుంచి బయట జిల్లాలకు పంపిన అభ్యర్థులూ ఓడిపోయారు. ఆఖరు నిమిషంలో నియోజకవర్గాలు తారుమారు చేసి టిక్కెట్టు కేటాయించిన వాళ్లు ముగ్గురూ ఓడిపోయారు. ఏ వ్యూహం ఫలితం ఇవ్వలేదు. ఏ అస్త్రం ఉపయోగపడలేదు. సామాజికాంశం ఇక్కడ పనిచేయలేదు. అతి కష్టం మీద రెండు నియోజకవర్గాల్లో బయటపడ్డారు. ఇక పార్టీ ద్వితీయశ్రేణి నేతలు, గ్రామస్థాయి నేతలందరూ వైఎస్.జగన్‌పైనే గుర్రుగా ఉన్నారు. ఆయన వల్లే.. ఆయన ఇంట్లో నుంచి బయటకు రాకపోవడం వల్లనే నష్టం జరిగిందంటున్నారు. పలు రకాలుగా విమర్శలు చేస్తున్నారు. అధికారంలోకి రాక ముందు ఎలా ఉన్నారు? వచ్చాక ఎలా ఉన్నారనే దానిపైనా చర్చలు నడుస్తున్నాయి. కీలకమైన నేతలకు కూడా కలిసే అవకాశం రాలేదని వాపోతున్నారు. ఏనాడైనా సిఎంను కలిశామా? కలిసే అవకాశం ఇచ్చారా? అని ఇప్పుడు ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థుల్లోనూ చర్చ సాగుతోంది. పార్టీ క్యాడర్ తీవ్ర అసంతృప్తి చెందుతోంది. గట్టిగా పనిచేయాలనే భావన మండలస్థాయి నేతల్లో తగ్గింది. ఎవరూ పార్టీని ఓన్ చేసుకుని పనిచేయలేదని చెబుతున్నారు. ఆర్థిక ప్రయోజనాలూ లేకపోవడం కూడా క్యాడర్‌లో నిరుత్సాహాన్ని ▶ 2లో

అవగాహన కల్పించడం వల్లే..

జిల్లాలో భారీగా ఓటింగ్

- ఎన్నికల విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- కలెక్టర్ దినేష్‌కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటు హక్కు అవగాహనా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడంతో ఎన్నికల్లో జిల్లాలో 88.52 శాతం ఓటింగ్ నమోదు కావడం సంతోషకరమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, శాంతియుతంగా, విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాల్లో కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్‌తో కలసి పాత్రికేయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో జరిగిన సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలు, ఎన్నికల అధికారులు, జిల్లా అధికారులు, మీడియా మిత్రులు, ఎన్నికల పరిశీలకులు, ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు ఎన్నికల నిర్వహణలో వివిధ శాఖల అధికారుల సహాయ సహకారాలు, భాగస్వామ్యం మరువలేనిదన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా, నిష్పక్ష పాతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని, సమిష్టి కషితో ఎన్నికలను పారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందరు అధికారులు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు.

జిల్లాలో మొత్తం 2183 పోలింగ్ కేంద్రాల్లో 18,22,470 మంది ఓటర్లు ఉండగా, మొత్తం 16,13,255 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగిందన్నారు. మొత్తం 28,058 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకోగా, 23,365 ఓట్లు వ్యాలిడ్ కావడం జరిగిందనీ, 4,693 ఓట్లు ఇన్ వ్యాలిడ్ అయినట్లు కలెక్టర్ వివరించారు. సి విజిల్ ద్వారా మొత్తం 1157 ఫిర్యాదులు రాగా 97 శాతం మేర సరాసరి 28.47నిమిషాల కాలంలో సదరు ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియలో మొత్తం 7.22 కోట్ల రూపాయల విలువ గల వస్తువులను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు, జిల్లా యంత్రాంగం, రాజకీయపార్టీల ప్రతినిధులు అందించిన సహకారానికి కలెక్టర్ ఈ సందర్భంగా హదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికల పోల్లింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ▶ 2లో

చురుగ్గా హైవే విస్తరణ పనులు

- హైదరాబాద్ వెళ్లేందుకు సులభతరమైన మార్గంగా వాడరేవు-పిడుగురాళ్ల 167ఎ రోడ్డు
- మూడు జాతీయ రహదారులను అనుసంధానం చేస్తూ..నిర్మాణం



నిర్మాణంలో జాతీయ రహదారి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో ఉన్న మూడు జాతీయ రహదారులను అనుసంధానం చేస్తూ హైదరాబాద్‌కు వెళ్లేందుకు సులభతరమైన మార్గంగా ఉన్న వాడరేవు-పిడుగురాళ్ళ 167ఎ జాతీయ రహదారి విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. జిల్లాలో బాపట్ల, చీరాల మీదుగా దిగమర్రు-ఒంగోలు జాతీయ రహదారి ఉంది. కోల్‌కతా, చెన్నై జాతీయ రహదారి జిల్లాలోని మార్టూరు, మేదరమెట్ల మీదుగా వెళుతుంది. అద్దంకి మీదుగా నకిరేకల్ మీదుగా మరో జాతీయ రహదారి ఉంది. ఈ మూడు రహదారులను కలుపుతూ చీరాల వాడరేవు నుంచి పర్చూరు, చిలకలూరిపేట, నర్సరావుపేట మీదుగా పిడుగురాళ్ల వరకు ఉన్న జాతీయ రహదారిని నాలుగు వరుసల రోడ్డుగా నిర్మిస్తున్నారు. ఇందుకోసం వాడరేవు నుంచి చిలకలూరిపేట వరకు ఉన్న 47 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులను కేంద్ర ఉపరితల రవాణా శాఖ, జాతీయ రహదారుల సంస్థలు ఒక ప్యాకేజిగా టెండర్లు పిలిచారు. ఈ టెండర్‌ను దక్కించుకున్న రాజేంద్రసింగ్ బాంబూ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్మాణ పనులను చేపట్టింది. రోడ్డు విస్తరణ పనుల కోసం బాపట్ల జిల్లాలో 35 కిలోమీటర్ల మేర భూసేకరణ పనులు పూర్తయ్యాయి. ఈ పనుల కోసం రూ.825 కోట్ల నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభించారు. చీరాల వాడరేవు నుంచి చిలకలూరిపేట మీదుగా పిడుగురాళ్ల వరకు ఉన్న జాతీయ రహదారి నెంబరు 167ఎను నాలుగు లేన్లుగా నిర్మించేందుకు కేంద్ర రహదారుల శాఖ ఆమోదం తెలిపింది. ఇప్పటికే ఉన్న రోడ్డులో కొంత మేర దానినే విస్తరణ చేసి నాలుగు లైన్ల రహదారిగా విస్తరిస్తారు. కొన్ని చోట్ల బైపాస్ రోడ్లు వేయనున్నారు. ఇందులో భాగంగా వాడరేవు- పిడుగురాళ్ళ రోడ్డును వాడరేవు గ్రామం నుంచి కాకుండా అక్కడి సముద్రం ఒడ్డున ఉన్న కేపాల్ అతిథిగృహం నుంచి నూతన రహదారి నిర్మాణ పనులు చేపడుతున్నారు. గ్రామం ▶ 2లో

ఇంత ఘోర ఓటమా.?

(మొదటిపేజీ తరువాయి)

పెంచింది. బటన్ నొక్కడం తప్ప ఇంకేముందంటున్నారు. వాళ్లయినా వేస్తారనుకోవడానికి పార్టీకి తెలియకుండానే వాలంటీర్లతో అన్నీ జరిగిపోయాయంటున్నారు. ఆఖరు నిమిషంలో అభ్యర్థులను మార్చడంతో మండల నేతలకు, అభ్యర్థులకు సమన్వయం లేకుండా పోయింది. పెత్తనం..డబ్బు విషయాల్లో సమన్వయలోపాలు ముందుకు వచ్చాయి. ఎవరిని నమ్మాలో.. ఎవరిని నమ్మకూడదో తెలుసుకునే లోపే అంతా అయిపోయింది. జరగాల్సిన నష్టం జరిగింది. కనీసం మండలస్థాయి నేతల పేర్లు కూడా గుర్తుపెట్టుకునే పరిస్థితి రాలేదు. గ్రామాల్లో నేతలకు తమకు గుర్తింపులేదని గోలగోల చేస్తున్నారు. ఎవరు వచ్చి కలిసినా ఎవరో అన్నట్లుగా అభ్యర్థులు వారి మొఖాలను చూడటంతో అంతా అయోమయంగా మారింది. మంత్రులుగా ఉన్న ఆదిమూలపు సురేష్‌తో పాటు మేరుగ నాగార్జున.. ఇలా ఇద్దరికీ ఈ పరిస్థితే ఎదురైంది. పరిస్థితి అభ్యర్థులకూ అర్థమైంది. ఉన్న చోట ఓడిపోతామనే అంచనాతో వేరేచోట వేయడం కూడా ఉపయోగం లేదని తేల్చారు. బలవంతంగానే వెళ్లారు. జగన్‌ను ఎదురుచెప్పలేక పోటీ చేశారు. ఇవన్నీ శాపాలుగా మారాయని ఇప్పుడు వాపోతున్నారు. అంతర్మథనం చెందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం నేతలపై ముఖ్యంగా చంద్రబాబు అరెస్టు సమయంలో సోషల్‌మీడియాలో కొడాలి నాని, పేర్ని నాని, రోజా తదితరుల బూతులు పురాణాలు కొంపముంచాయనే చర్చ సాగుతోంది. తెలుగుదేశం క్యాడర్‌లో కసి పెంచాయని ఒప్పుకుంటున్నారు. ఇప్పుడు దాడులకూ వాళ్లే కారణమని భయపడుతున్నారు. ఓటమికి ఇంకా ఏమేమి కారణాలు ఉన్నాయనే దానిపై సమీక్ష చేయాల్సి ఉంది. పార్టీ నేతలు ఆ దిశగా ఇప్పట్లో అడుగేసే పరిస్థితి కూడా లేదు. పై విషయాలే ఓటమికి కారణాలుగా ప్రస్తుతానికి వైసిపి శ్రేణుల్లో చర్చ సాగుతోంది.

అవగాహన కల్పించడం వల్లే..
జిల్లాలో భారీగా ఓటింగ్

(మొదటిపేజీ తరువాయి)

ఆస్కారం లేకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో జిల్లా పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పని చేసి విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఓట్ల లెక్కింపు ముగిసే వరకు జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు, కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు పోలీస్ శాఖలో ఉన్న హెూంగార్డు నుండి ఎస్.పి స్థాయి వరకు ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా, నిబద్ధతతో, సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రతినిధులు, మీడియా వారికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులు కలెక్టర్ దినేష్ కుమార్ ను శాలువతో సన్మానించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా హైవే నిర్మాణ పనులు

(మొదటిపేజీ తరువాయి)

వెలుపల నుంచి నూతనంగా నిర్మిస్తున్న బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వారి భవనాలను వెనుక వైపు నుంచి కీర్తివారిపాలెం సమీపంలో వాడరేవు రోడ్డులో ఉన్న పెట్రోల్ బంకు వద్ద పాత రోడ్డులో కలుపుతున్నారు. అక్కడి నుంచి వాకావారిపాలెం గ్రామం వెలుపల వరకు ఉన్న రోడ్డును విస్తరిస్తున్నారు. ఇక్కడి నుంచి చీరాల ఈపురుపాలెం పాత బైపాస్‌కు సమాంతరంగా వస్తున్న రహదారి 216 రహదారి మీదుగా నూతన రహదారి నిర్మాణం జరుగనుంది. ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ వద్ద చీరాల, పొన్నూరు రోడ్డు మీదుగా, రైల్వే లైన్ మీదుగా రోడ్డు, రైల్వే ఓవర్ బ్రిడ్జి ల నిర్మాణం జరుగనుంది.అక్కడి నుంచి చీరాల మంచినీటి రిజర్వాయర్ వెనుక నుంచి నూతన రహదారి నిర్మాణం జరిపి కారంచేడు గ్రామం వెలుపల నుంచి బైపాస్ రోడ్డును నిర్మించనున్నారు.అక్కడి నుంచి పర్చూరు వరకు పాత రోడ్డును విస్తరించి, పర్చూరు వెలుపల నుంచి మరో బైపాస్ రోడ్డును నిర్మిస్తారు. పర్చూరు వెలుపల ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నుంచి తిరిగి పాత రోడ్డునే నాలుగు వరుసలుగా విస్తరణ జరిపి రోడ్డు నిర్మాణాలు జరపనున్నారు. ఎగువన పసుమర్రు నుంచి బైపాస్ రోడ్డు నిర్మించి చిలకలూరిపేట మీదుగా నూతన జాతీయ రహదారి నిర్మాణం జరుగనుంది. ఈ మేరకు వాడరేవు, చీరాల, కారంచేడు-పర్చూరు రోడ్డులో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే ఉన్న పాత రెండు వరుసల రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించే పనులు చేపట్టారు. రహదారి పక్కన ఉన్న చెట్లను తొలగించకుండా వీలయనంత వరకు సదరు చెట్లు రోడ్డు మధ్యలో ఉండేలా రెండు వైపులా రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. రెండేళ్ల కాలంలో రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసే దిశగా పనులు జరుగుతున్నాయి. ఈ రోడ్డు పనులు పూర్తయితే హైదరాబాద్ నేరుగా వెళ్ళే మార్గం సుగమం అవుతుంది. మూడు జాతీయ రహదారులకు ఈ రోడ్డు అనుసంధానంగా మారనుంది. చీరాల-బాపట్ల సముద్రతీర ప్రాంతం పర్యాటక కేంద్రంగా మారిన నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చేందుకు సులభతరమైన రవాణా మార్గంగా వాడరేవు-పిడుగురాళ్ళ జాతీయ రహదారి ఉండనుంది.

ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-సంతనూతలపాడు



విజేతలకు బహుమతులను అందిస్తున్న ఆయుర్వేద వైద్యులు కరుణాకరరావు

స్థానిక శాఖా గ్రంథాలయంలో శుక్రవారం వేసవి శిక్షణా శిబిరం ముగింపు సభ జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలకు ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కరుణాకరరావు, గౌతమ్ స్కూలు కరస్పాండెంట్ చలువాది శ్రీనివాసరావు, అర్చకులు శివరామకృష్ణ చేతుల మీదుగా బహుమతులను అందించారు. అనంతరం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అర్చకులు శివరామకృష్ణను గ్రంథపాలకుడు సత్యనారాయణ శాలువా కప్పి సన్మానించారు.

విత్తనాల షాపులు తనిఖీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలోని విత్తనాల షాపులను దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. న్యూ చెన్నారెడ్డి సీడ్స్, మీనాక్షి ట్రేడర్స్, శ్రీ గురు సాయి ట్రేడర్స్, శ్రీ గోవర్ధిని ఏజెన్సీస్, మన గ్రోమోర్ సెంటర్‌లో తనిఖీ చేసి అనుమతి లేని విత్తనాలను గ్రోమోర్ షాపులో రూ.51,840 పత్తి విత్తనాలను అమ్మకాలు నిలుపుదల చేశారు. నవత ట్రాన్స్‌పోర్టు కార్యాలయాన్ని తనిఖీ చేసి గత నెల రోజుల నుంచి ఏయే షాపులకు విత్తనాల దిగుమతి జరిగిందో రికార్డులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు రసీదులు ఇవ్వాలని అన్నారు. అనుమతులు ఉన్న కంపెనీల విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మకాలు జరపాలని సూచించారు. ఆయన వెంట ఎఒ జవహర్‌లాల్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ గౌరవ ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No :18/2022
IN
OS No : 70/2021

మర్రిపూడి హరిబాబు ... డి.హెచ్.ఆర్
వర్సెస్
బండ్లమూడి శ్రీనివాసరావు ...జె.డి.ఆర్

To
బండ్లమూడి శ్రీనివాసరావు,
తండ్రి లేటు బాలకోటయ్య @ కోటయ్య,
నివాసం: డోర్ నెంబర్ 3-67,చెల్లెమ్మ తోట,
టంగుటూరు గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్‌న EPలో డి.హెచ్.ఆర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసి సదరు EPలో మీ ఆస్తులను జప్తు కోరుచూ పిటిషను దాఖలు చేయగా గౌరవ కోర్టు వారు ఆర్డర్ 21 రూల్54 ఆఫ్ సి.పి.సి మీ నోటీసు నిమిత్తం తేదీ 25-06-2024 కి వాయిదా వేసి యున్నారు కావున పైన కనబరిచిన తేదీన ఉదయం గం.10:30 కి పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరైపై పిటిషన్‌లో మీఆక్షేపణలు తెలియజేయనిఎడల సదరు పిటిషను మీపరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది

// గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ఒంగోలు **పర్వతరెడ్డి వెంకటేశ్వరరావు**
తేది: 07-06-2024 **షేక్ సందాని**
న్యాయవాదులు,ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 280/2023

గాధంశెట్టి శేషావలి ..వాది
వర్సస్
శివాపురం సురేష్ ..ప్రతివాది

To,
<u>ప్రతివాది చిరునామా</u>
శివాపురం సురేష్ తండ్రి వెంకటేశ్వర్లు,
హిందూ, వయస్సు 35 సంవత్సరాలు, వ్యాపారం,
ఇంటి నెం 3-13-4ఎ, నటరాజ్ వీధి,
గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పైదావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ:20-08-2024న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 07-06-2024 **ఇట్లు**
శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
శ్రీ బి.ప్రకాష్,
వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం : **9393442442**

ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No: 996/2022

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి.ఎస్.ఆర్ శర్మ కాలేజీ బ్రాంచ్ ఒంగోలు ... వాది
వర్సెస్
పఠాన్ మహబూబ్ ఖాన్ ... ప్రతివాదులు

To
పఠాన్ మహబూబ్ ఖాన్,
తండ్రి అమానుల్లా ఖాన్,
నివాసం: డోర్ నెంబర్ 12-457-A149, 7th లైన్,
పిర్లమాన్యం గవర్నమెంట్ స్కూల్ దగ్గర, పేర్నమిట్ట,
అనువారికి

వాది దావా పరిహారములు రాబట్టుకొను నిమిత్తం మీపై పై నెంబర్ నాదావా చేయగా దావా నోటీసు నిమిత్తం తేదీ :20-06-2024న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీల్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని ఎడల మీపరోక్షమందు విచారించి తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ముదివర్తి రాఘవరావు
పెళ్లూరి వసుంధర
అడ్వకేట్స్ సీతారాంపురం,
ఒంగోలు

నోటీసు

మార్కాపురం VIవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

<u>ఐ.ఏ.నెం.779/2018</u>
<u>ఓ.ఎస్.నెం.13/2018</u>

షేక్ మహబూబ్ బాషా ...పిటీషనరు/వాది
V/s
మిట్టమీద వెంకట నరసమ్మ (Died) వగైరాలు
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
19) షేక్ ఖాదరున్
W/o అల్లబ, ముస్లిం, 45 సంలు, గృహిణి,
21) షేక్ బాజీ W/o వలి, ముస్లిం,
వయస్సు 38 సంలు, గృహిణి.
పైన తెలిపిన వారు 19 మరియు21 వారి గల నివాసము, పడమటి పాలెం, పొదిలి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావా పరిహారములు పొందగోరి వాది మీ పైన దావా దాఖలు చేసియున్నారు. గనుక మీఆక్షేపణలున్న తే:19-06-2024 ది పగలు 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తెల్పుకొనేది. లేనిచో ఎక్స్ పార్టీగా తీర్మానించబడునని తెల్పుకొనేది.

// By order of the court //

వాయిదా తేదీ : 19-06-2024
మార్కాపురం **షేక్ మస్తాన్ వలి**
తేదీ:07-06-2024 **నాయబ్ రసూల్ షేక్**
వాది తరపు అడ్వకేట్స్

మహారాజ శ్రీ ఒంగోలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S.No.1016/2021

కెనరా బ్యాంక్, గద్దలగుంట బ్రాంచ్, ఒంగోలు..వాది
మరియు
స్నేహా మెడికల్ స్టోర్స్ రిప్రజంటెడ్ బై సోల్‌ప్రొప్రైటర్ బోరెడ్డి మహేష్ రెడ్డి మరొకరు ...ప్రతివాదులు

To:
D1
Sneha Medical Stores, Rep. by sole proprietor, Boreddy Mahesh Reddy, Son of Venkata Subba Reddy, Hindu, aged 32 years D-No.5-137-A, NGO Colony, 4th lane, Ongole, Prakasam District.

పై కేసులో మీకు నోటీసు నిమిత్తం అనేక పర్యాయాలు రిజిష్టరు పోస్టుద్వారా, కోర్టుద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, కోర్టువారి వుత్తర్వుల ప్రకారం ఈ పేపరు ద్వారా మీకు నోటీసు పంపడమైనది. కావున మీరు 08-07-2024వ తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు స్వయంగా గానీ, లాయరుద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియడల మీపరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా తెలియపరచటమైనది.

వాయిదా తేది: 08-07-2024

ఇట్లు
బొడ్డు రామలింగం
వాది తరపు న్యాయవాది, ఒంగోలు

నోటీసు

మార్కాపురం VIవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

<u>ఐ.ఏ.నెం.777/2018</u>
<u>ఓ.ఎస్.నెం.13/2018</u>

షేక్ మహబూబ్ బాషా ...పిటీషనరు/వాది
V/s
మిట్టమీద వెంకట నరసమ్మ (Died) వగైరాలు
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
19) షేక్ ఖాదరున్, W/o అల్లబ,
ముస్లిం, 45 సంలు, గృహిణి,
21) షేక్ బాజీ, W/o వలి, ముస్లిం,
వయస్సు 38 సంలు, గృహిణి.
పైన తెలిపిన వారు 19 మరియు21 వారిగల నివాసము, పడమటిపాలెం, పొదిలి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావా పరిహారములు పొందగోరి వాది మీపైన దావాదాఖలు చేసియున్నారు. గనుక మీఆక్షేపణలున్నచోతే:19-06-2024ది పగలు 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరైతెల్పుకొనేది. లేనిచో ఎక్స్ పార్టీగా తీర్మానించబడునని తెల్పుకొనేది.

// By order of the court //

వాయిదా తేదీ : 19-06-2024
మార్కాపురం **షేక్ మస్తాన్ వలి**
తేదీ:07-06-2024 **నాయబ్ రసూల్ షేక్**
వాది తరపు అడ్వకేట్స్

CHANGE OF NAME

I, **SEETHA MAHALAKSHMI PANGULURI** W/o. **SURESH BABU PANGULURI,** D.NO: 7-335-A, JANANI ENCLAVE, SIVAJI NAGAR, MANGAMUR ROAD, ONGOLE, prakasam dt-523001, AP. I agree to Change my name in my daughter's SSC Examination certificate **PANGULURI SITHA MAHALAKSHMI** TO **SEETHA MAHALAKSHMI PANGULURI.**

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌను నందు గల వెంకటేశ్వర కాలని, డోర్ నెం:6-109 నివాసి అయిన **యోగిశెట్టి చిన్న గాలయ్య** గారి కుమారుడు **రమేష్** గారు మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా

నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ప్రకాశం జిల్లా ఒంగోలు సబ్ రిజిష్టారు వారి కార్యాలయములో రిజిష్టరు కాబడిన విక్రయ **దస్తావేజు నెం.1396/2016** ద్వారా కొనుగోలు చేసి సదరు ఆస్తిని సంపూర్ణ హక్కులతో అనుభవిస్తున్నారని, మరియు సదరు దస్తావేజునకు లింకు దస్తావేజు అయిన ఒంగోలు S.R.O లో రిజిష్టరు కాబడిన **ద.నెం.3564/2010**ని పోగొట్టుకున్నారని, సదరు విషయమై ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సదరు పోలీసు వారు సదరు పోయిన దస్తావేజు దొరకలేదని సర్టిఫికేట్ ఇచ్చియున్నారు. క్రింది షెడ్యూలు దాఖలలో ఆస్తి విషయమై ఎవరికైె ఏ విధమైన హక్కులు గాని, ఆసక్తి గాని లేదా సదరు పోయిన దస్తావేజు దొరికిన గాని, సదరు దస్తావేజులతో ఈ నోటీసు ప్రచురించిన **'7' ఏడు** దినములలో ఈ క్రింది సంతకం దారు, వ్యక్తిగతంగా గాని, లేదా న్యాయవాది ద్వారా గాని సంప్రదించ గలరు. లేని ఎడల ఎవరికి ఏ విధమయిన అభ్యంతరములు లేదా సదరు పోయిన దస్తావేజు దొరకలేదని పరిగణించబడును. గడువు తరువాత వచ్చే అభ్యంతరములు పరిగణించబడవు.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్.రి. యిలాకా, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన ఒంగోలు రూరల్ గ్రామ సర్వే నెం.138/1బి.రులో ప్లాట్ నెం.1డి రులోని ఖాళీ స్థలమునకు హద్దులు
తూర్పు : గ్రీన్ బెల్టు, **దక్షిణం :** పులివర్తి అజయ్ కుమార్ గారి ప్లాటు నెం.1సి. రు స్థలము, **పడమర:** 40 అ.లు వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** పప్పు విక్రమ్ గారి ప్లాటు నెం.1ఇ స్థలము.
ఈ హద్దులలోని 780 చ.అ లు లేక 10 గదుల 60 చ.అ.లు లేక 86.6 చ.గ.లు లేక 72.79 చ.మీ.ల స్థలము.

చల్లా వెంకటప్పారెడ్డి, న్యాయవాది,
డోర్ నెం.139/67/ఎ, రెండవ లైన్,
క్రిష్ణా నగర్, వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర,
సమతా నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా. ఫోన్ : 9848044909



మాట్లాడుతున్న గొట్టిపాటి లక్ష్మి

ఓడిన చోటే గెలిచి చూపిస్తా

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

ఓడిన చోటే గెలిచి చూపిస్తానని టిడిపి కూటమి దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దర్శిలోని లంకోజినపల్లి రోడ్‌లోనున్న తన నివాసంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ తనపై ఆదారాభిమానులు చూపిన దర్శి నియోజకవర్గ ప్రజలందరికీ కతజ్ఞతలు తెలిపారు. 40 రోజు కాలంలోనే 99,430 మంది తనకు ఓట్లు వేసి ఆదరించారన్నారు. జూలై1న డాక్టర్స్ డే సందర్భంగా దర్శిలో ఉచిత మెగా శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు. తాను ఇక్కడే ఉంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే నారశెట్టి పాపారావు మాట్లాడుతూ జరిగిపోయిన దాని గురించి ఆలోచించకుండా గ్రామాల అభివద్ధి కోసం అందరం కలిసి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిని నారాయణరెడ్డి, ఎం.శ్రీనివాసులు, తాళ్లూరు ఎంపిపి తాడికొండ శ్రీనివాసరావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి, జనసేన, నాయకులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న అబ్దుల్ గఫార్

శివారు ప్రాంతాల అభివృద్ధికి కృషి

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరిలోని శివారు ప్రాంతాల అభివద్ధికి కషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. సమస్య- పరిష్కారం కార్యక్రమంలో భాగంగా గార్లపేట రోడ్డు లోని భ్రమరా వెంచర్ వెళ్లే రోడ్డు వద్ద ఉన్న పాముల కాలనీని శుక్రవారం సందర్శించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. విద్యుత్ దీపాలు, బోరు మోటారు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని చైర్మన్‌ను కోరారు. దీంతో స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. కనిగిరి పట్టణంలో చాలా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని త్వరలో ఈ ప్రాంత సమస్యలను కూడా పరిష్కస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాస్, పాముల సంఘ నాయకురాలు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



రహదారిపై చేరిన నీరు

రహదారిపై నీరు.. రాకపోకలకు ఇక్కట్లు

సిఎస్ పురంరూరల్ : మండల కేంద్రమైన సిఎస్‌పురం నుంచి డిజిపేట వెళ్లే రహదారిలో ర్నతం జూనియర్ కాలేజీ ఎదుట రోడ్డుపై మురుగు నీరు నిలిచింది. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాతంలో రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. ఆ గుంటల్లో నీరు చేరింది. ఫలితంగా ఆ నీటిలో రాకపోకలు సాగించేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. ముఖ్యంగా రాత్రి వేళలో వాహన చోదకులు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. గుంతల్లో నీరు నిల్వ ఉండటతో అవి కానరాక అవస్థలు పడాల్సి వస్తుంది. ఈ రహదారి నేషనల్ హైవే పరిధిలో ఉందని ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలకు మరమ్మతులు చేయి రహదారిపై నీరు నిల్వ ఉండ కుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

అధికారి నిబద్దతతో పనిచేసినప్పుడు ఎప్పటికీ వారికి గుర్తింపు ఉంటుందని ఎంపిపి నలమలపు అంజమ్మ తెలిపారు. మండల విస్తరణాధికారి కుమారి ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి అంజమ్మ మాట్లాడుతూ కుమారి మంచి అధికారిగా అందరి మన్ననలు పొందారన్నారు. అనంతరం కుమారి, తాతయ్య దంపతులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మహలక్ష్మి, డిప్యూటీ తహశీల్దారు ఎన్. జయలక్ష్మి, నలమలపు కష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భైరవకోనలో మాగుంట ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనను శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఎంపీగా విజయం సాధించిన నేపథ్యంలో రాఘవరెడ్డి భైరవకోనకు విచ్చేసి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు రాఘవరెడ్డిని స్వామి వారి శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సిద్దు రమణారెడ్డి, సర్పంచి ముప్పాళ్ళ శ్యామలమ్మ,



భైరవ కోనలో పూజలు నిర్వహిస్తున్న మాగుంట రాఘవరెడ్డి

గుంటిమడుగు వెంకట్రామరాజు, ముప్పాళ్ళ వెంకట నరసరాజు, షేక్ రజ్జబ్ బాషా, ఆలా తిరుపతయ్య, టిడిపి నాయకులు తదితరులు పాల్గొ న్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కొత్తపట్నం

స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం ముగింపు సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు సిహెచ్.కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ పిల్లల వద్ద ఉండటం వల్ల పుస్తకాలు చదివే వారి సంఖ్య తగ్గుతుందన్నారు. అనంతరం సూపర్ బంగారం ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు అజయ్‌బాబు, సిహెచ్. కోటేశ్వరరావు, ఉర్దూ పాఠశాల చైర్మన్ ఎస్‌కె. మస్తాన్‌వలి, రిసోర్స్ పర్సన్ పి.శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే స్వామికి అభినందనలు

ప్రజాశక్తి-కొండపి

సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామిని బీసీ సెల్ రాష్ట్ర నాయకులు బత్తుల నారాయణస్వామి తూర్పునాయుడుపాలెంలోని ఆయన నివాస గృహంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేకి అభినందనలు తెలిపిన వారిలో శాలివాహన సాధికారిక కన్వీనర్ ఆమూదాలపల్లి గంగాధర్, నాయకులు బత్తుల ఆంజనేయులు, గల్లా రాఘవ, చల్లా కోటిలింగం, బత్తుల ప్రసాదు, బి.సోమయ్య, నేతి రవికుమార్, దేపూరి మస్తాన్,



ఎమ్మెల్యే స్వామికి అభినందనలు తెలుపుతున్న నాయకులు

బూదవాటి కిరణ్, ముక్కు ప్రసాదు తదితరులు ఉన్నారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న నాయకులు

అనుమానంతో భార్యను హతమార్చిన భర్త

ప్రజాశక్తి- చినగంజాం

అనుమానంతో కట్టుకున్న భార్యనే భర్త కడతేర్చాడు. ఈ ఘటన మండల కేంద్రమైన చినగంజాం ఎన్‌టికాలనీలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు కథనం ప్రకారం... చినగంజాం ఎస్‌టి కాలనీలో దుర్గ,కత్తి శ్రీనివాసరావు అనే దంపతులు నివసిస్తున్నారు. వారికి 15 ఏళ్ల క్రితం వివాహమైంది. ముగ్గురు సంతానం ఉన్నారు. ఈ క్రమంలో గత కొంత కాలంగా శ్రీనివాసరావు భార్య దుర్గను అనుమానిస్తున్నాడు. ఈ క్రమంలో ఇటీవల చినగంజాం మహాలక్ష్మి ఎన్‌టి కాలనీలోని పుట్టింటికి పిల్లలను తీసుకొని దుర్గ వెళ్లింది. కలిసి వచ్చింది. శ్రీనివాసరావు శుక్రవారం అక్కడి వెళ్లాడు. ఈ నేపథ్యంలో భార్యా భర్తలు మధ్య గొడవ చోటు చేసుకుంది. చివరకూ శ్రీనివాసరావు కత్తితో దుర్గ మెడపై నరకడంతో ఆమె అక్కడిక్కడే మృతిచెందింది. మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో మేకలు మృతి

ప్రజాశక్తి- పిసిపల్లి

విద్యుత్ షాక్‌తో రెండు మేకలు మృతి చెందాయి. ఈ ఘటన మండల పరిధిలోని మారెళ్ల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... మారెళ్ల గ్రామానికి బోయపాటి వెంకటేశ్వర్లు చెందిన రెండు మేకలు విద్యుత్ స్తంభం సమీపంలో మేత మేస్తున్నాయి. అదే సమయంలో ఎర్త్ రావడంతో షాక్ గురై చనిపోయాయి. మృతిచెందిన మేకల విలువ సుమారు రూ.40 వేలు ఉంటుదని బాధితుడు వెంకటేశ్వర్లు తెలిపాడు.

వరుస చోరీలతో ప్రజల బెంబేలు

ప్రజాశక్తి- అద్దంకి

వరుస చోరీలతో అద్దంకి పట్టణ ప్రజలు వణికి పోతున్నారు. ఎవరైనా ఇంటికి తాళం వేసి బయటకు వెళి వచ్చే సరికి ఆ ఇంటిలో చోరీ జరుగుతుంది. గుర్తుతెలియని వ్యక్తులు గత రెండు రోజుల నుంచి అద్దంకి మరియు గ్రామీణ ప్రాంతాలలో తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి చోరీలకు పాల్పడుతున్నారు. అద్దంకి పట్టణంలోని ఆయిల్ మిల్ రోడ్‌లో నివాసముంటున్న బెల్లం రాజేష్ తమ కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రకు వెళ్లాడు. గుర్తుతెలియని వ్యక్తులు వారి ఇంటి తలుపులు పగలగొట్టి ఇంటిలోని బీరువా,కబ్‌బోర్డుల్లో దాచి పెట్టిన కిలో వెండి సామగ్రి, 30 తులాలు బంగారం, రూ.2.25 లక్షలు నగదు, మూడు డైమండ్స్‌ను అహరించారు. ఈ ఘటన శుక్రవారం ఆసల్యంగా వెలుగుచూసింది. ఇంటి యజమాని కిటికీల తాళాలు పగలగొట్టి కింద ఉండడం చూసి బాధితుడు బెల్లం రాజేష్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. బాధితుడు రాజేష్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు. పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేసి చోరీలకు పాల్పడుతున్న నిందితులకు పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఏలూరికి శుభాకాక్షలు చెబుతున్న అధికారులు

ఏలూరికి అధికారుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - యద్దనపూడి

ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావును మండలానికి చెందిన పలువురు అధికారులు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వెలుగు ఎపిఎంలు వెంకట్రావు, మధు, పంచాయతీ కార్యదర్శులు శరత్, కె శ్రీను, గోపాల్, చరణ్, వ్యవసాయ అధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు.



ఎంఎల్ఎ నాదేండ్లను కలిసిన జనసేన నాయకులు గోరంట్ల

నాదెండ్లను కలిసిన గోరంట్ల సాయి

ప్రజాశక్తి - అద్దంకి

ఎంఎల్ఎ ఎన్నికైన జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కమిటీ సభ్యులు, అద్దంకి జనసేన నాయకులు గోరంట్ల సాయి శుక్రవారం కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అద్దంకిలో జనసైనికులు కష్టంపడి గొట్టిపాటి రవికుమార్ అత్యధిక మెజార్టీతో గెలవడానికి కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రజలు గొప్ప అవకాశాన్ని ఇచ్చారని, అటువంటి ప్రజలకు అన్నీ విషయాలల్లో జనసైనికులు ముందుండి సహాయపడాలని సూచించారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతీ పథకం ప్రజలకు చేరువచేయాలని అన్నారు.



మాట్లాడుతున్న లైబ్రేరియన్ ఎస్ విజయలక్ష్మి

ముగిసిన వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - నిజాంపట్నం

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయని గ్రంథాలయ అధికారి ఎన్ విజయలక్ష్మి అన్నారు. వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్థానిక శాఖ గ్రంథాలయంలో బహుమతులు శుక్రవారం అందజేశారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా శిక్షణ తరగతులు నిర్వహించామని అన్నారు. పుస్తక పఠనం విద్యార్థుల్లో విషయ పరిజ్ఞాన శక్తిని పెంచుతుందని అన్నారు. పుస్తక పఠనం జ్ఞాపక శక్తిని, పరిశోధనా సామర్థ్యాన్ని పెంచుతుందని తెలిపారు. సెల్‌ఫోన్‌తో ఎక్కువ సమయం గడపడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని, అదే పుస్తకాలతో సమయం గడిపితే అనేక ఆరోగ్యకర ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. మంచి పుస్తకం జీవితంపై ఎంతో మంచి ప్రభావం చూపుతుందని అన్నారు. మహనీయుల జీవితాలు తెలుసుకోవచ్చని అన్నారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు వ్యాకరణం, పద్యాలు, పాటలు నేర్పించడంలో విద్యార్థులకు శిక్షణ నేర్పామని అన్నారు. శిక్షణలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో విద్యార్థుల ఆలోచన, తెలివితేటలు, మేధోశక్తిని పెంచాయని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు షేక్ తాజుద్దీన్, కొల్లిపర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏడాదికి 200 రోజులు ఉపాధి పని కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ డిమాండ్

ప్రజాశక్తి - కొల్లూరు



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న టి కృష్ణమోహన్

ఉపాధి హామీ పథకం కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ శుక్రవారం మాట్లాడారు. కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ పనుల్లో యాంత్రికరణ పెరగడం వల్ల వ్యవసాయ కూలీలకు పని దినాలు తగ్గాయని అన్నారు. అందువలన ప్రతి కుటుంబానికి 200రోజులు పని కల్పించాలని కోరారు. నిత్యవసర ధరలు పెరగడం వలన సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు బతుకు భారం అవుతుందని అన్నారు. కాబట్టి ప్రతి వ్యక్తికి రూ.600 కూలి ఇవ్వాలని కోరారు. దానిలో భాగంగా పని ప్రదేశంలో ప్రథమ చికిత్స కిట్లను ఉంచాలని కోరారు. ఉపాధి కూలీలకు పలుగు, పార వంటి పనిముట్లు ఇవ్వాలని అన్నారు. కొల్లూరు గ్రామంలో ఒకటి నుంచి రెండు వారాలు మాత్రమే పనిచేస్తున్నారని, వంద రోజులు కచ్చితంగా పని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొనిగల సుబ్బారావు, ఐద్వా జిల్లా కార్యదర్శి సుభాషిణి, మెట్లు లక్ష్మీసుశీల, మాధవి, శ్రీదేవి, సుధాకర్, శ్రీను పాల్గొన్నారు.

విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

ఎంఎల్ఎ వేగేశన నరేంద్రవర్మ

ప్రజాశక్తి - కర్లపాలెం



సమావేశంలో ఎంఎల్ఎ వేగేశన నరేంద్ర వర్మ

టిడిపి ఘన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెబుతున్నట్లు ఎంఎల్ఎ వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఐలాండ్ సెంటర్లోని ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకుడి లా కాకుండా సేవకుని లా సేవ చేస్తానని అన్నారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లోని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అభివృద్ధి పథంలో నడిపించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఏ అధికారి అయిన లంచం అడిగితే ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించాలని సూచించారు. తన వద్దకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే నాయకులు, కార్యకర్తలు పులదండలు, శాలువాలు తీసుకురావద్దని అన్నారు. రాబోయేతరాలకు ఉపయోగపడే విధంగా పర్యావరణాన్ని రక్షించుకుందామని అన్నారు. ఒక మొక్క, లాంగ్ నోటు పుస్తకాలను తీసుకువస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. అనంతరం టిడిపి శ్రేణులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వేడుక చేసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి, జడ్పిటిసి పిట్ల వేణుగోపాలరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ ఏపూరి భూపతిరావు, మాజీ జెడ్పిటిసి గుంపుల కన్నయ్య, మాజీ సర్పంచ్ బొద్దుకూరి విజయ, మాజీ ఎంపిటిసి షేక్ బాజీ, కట్ట సుజాత, నాయకులు పిట్ల వసంతరెడ్డి, కాజా, ముసలయ్య, బెజ్జ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇప్పుడైనా 'అద్దంకి'కి మంత్రి పదవి వరించేనా.!?

- ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు పూర్వం ఏర్పడిన నియోజకవర్గం
- అన్ని పార్టీలను ఆదరించిన అద్దంకి ప్రజలు
- 15 అసెంబ్లీ ఎన్నికల్లో 11సార్లు అధికార పక్షానికే గెలుపు
- ఉద్దండులనే అసెంబ్లీకి పంపిన నియోజకవర్గం

ప్రజాశక్తి - అద్దంకి

ఉద్దండులకు ప్రాతినిధ్యం కల్పించిన అద్దంకి నియోజకవర్గానికి ఇప్పటి వరకు మంత్రి పదవి వరించలేదు. రాష్ట్ర చరిత్రలో కాంగ్రెస్ 8సార్లు ప్రభుత్వం ఏర్పాటు చేయగా వైసిపి ఒకసారి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. టిడిపి 6వ సారి ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం అవుతుంది. నియోజకవర్గంలో కృషి కార్ లోక్ పార్టీ తరపున ఒకసారి, సిపిఐ ఒకసారి, కాంగ్రెస్ నుండి ఐదు సార్లు, వైసీపీ నుండి ఒకసారి, టిడిపి నుండి 7సార్లు ఎంఎల్ఎలు గెలుపొందారు. అయినప్పటికీ ఇక్కడి నుండి గెలిచిన ఎంఎల్ఎలకు తగిన గుర్తింపు లేదనే అసంతృప్తి అన్ని పార్టీల్లోనూ ఉంది. మద్రాసు రాజధానిగా ఉన్న రాష్ట్రం నుండి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత 1955లో అద్దంకి నియోజకవర్గం ఏర్పడింది. కృషి కార్ లోక్ పార్టీ నుండి నాగినేని వెంకయ్య గెలుపొందారు. కెఎల్‌పి మద్దతుతో అప్పుటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుండి 1978వరకు ఐదు సార్లు ఎన్నికలు జరిగితే మూడుసార్లు కాంగ్రెస్ గెలిచింది. 1962లో సిపిఐ నుండి పి రంగనాయకులు గెలుపొందారు. మొత్తం ఐదుసార్లు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. 1967, 1972ల్లో కాంగ్రెస్ నుండి దాసరి ప్రకాశం రెండు సార్లు గెలుపొందారు. 1978లో కాంగ్రెస్ నుండి కరణం బలరామకృష్ణమూర్తి గెలుపొందారు. అదే ప్రభుత్వంలో నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మంత్రిగా ఉన్నారు. 1955 నుండి 1983 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. 1983లో టిడిపి ఆవిర్భావంతో అద్దంకి నుండి టిడిపి అభ్యర్థిగా బాచిన చెంచు గరటయ్య గెలుపొందారు. 1985 మధ్యంతర ఎన్నికల్లోను టిడిపి నుండి గరటయ్య రెండో సారి గెలిచారు. 1983 నుండి 1989 వరకు టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉంది. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి జాగర్లమూడి రాఘవ రావు గెలుపొందారు. తిరిగి 1994, 1999 ఎన్నికల్లో టిడిపి నుండి బాచిన చెంచుగరటయ్య మరో రెండు సార్లు గెలిచారు. అప్పటికి 4 సార్లు టిడిపి నుండి గరటయ్య గెలిచి రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా మంత్రి పదవి దక్కించుకోలేకపోయారు. 2004 ఎన్నికల్లో తిరిగి టిడిపి నుండి కరణం బలరామ కృష్ణమూర్తి గెలుపొందినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. 2009లో కాంగ్రెస్ నుండి గొట్టిపాటి రవికుమార్ గెలుపొందారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చింది. 2004లో మార్టూరు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గొట్టిపాటి రవికుమార్ గెలిచారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో మార్టూరు రద్దు కావడంతో ఆయన 2009లో అద్దంకి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన వైసీపీ నుండి 2014 ఎన్నికల్లోనూ గొట్టిపాటి రవికుమార్ మూడోసారి గెలుపొందగా అప్పటి ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదికి ప్రత్యేక రాజకీయ పరిస్థితుల్లో రవికుమార్ వైసీపీ వీడి టిడిపిలో చేరారు. 2019లోనూ టిడిపి అభ్యర్థిగా 4వ సారి ఎంఎల్ఎగా గెలిచారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడటంతో ప్రతికూల పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం 2024 ఎన్నికల్లో ఎంఎల్ఎగా 5వ సారి, టిడిపిలో 2వ సారి అత్యధిక మెజార్టీతో గొట్టిపాటి రవికుమార్ గెలుపొందారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే వరుసగా ఐదు సార్లు గెలిచిన సీనియర్ నేతగా గొట్టిపాటి రవికుమార్ గుర్తింపు పొందారు. ఇప్పుడైనా నియోజకవర్గ ప్రాధాన్యతను గుర్తించి నూతన ప్రభుత్వంలో మంత్రి పదవిని ఇచ్చి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరుతున్నారు.



గొట్టిపాటి రవికుమార్



లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సజ్జా వెంకటేశ్వరరావు

లోకేష్‌ను కలిసిన సజ్జా

ప్రజాశక్తి - చీరాల

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎంఎల్ఎ నారా లోకేష్‌ను టిడిపి చీరాల నియోజకవర్గ సీనియర్ నాయకులు సజ్జా వెంకటేశ్వరరావు శుక్రవారం మంగళగిరిలోని ఆయన నివాసం వద్ద కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో 91వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలవడంతోపాటు రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి తిరుగులేని విజయం సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు.



ఏలూరిని అభినందిస్తున్న జనసేన నాయకులు అనిల్

ఏలూరికి పలువురి అభినందన

ప్రజాశక్తి - పర్చూరు

ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావును పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన నియోజకవర్గ నాయకులు ఆలా అనిల్‌కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఎంఎల్ఎను కలిసిన వారిలో పంచాయితీ రాజ్ శాఖ ఇఇ అశోక్, అగ్రికల్చరల్ ఎడి ఎన్ మోహనరావు ఉన్నారు.



మాట్లాడుతున్న గోగన ఆదిశేషు

వికలాంగుల ఉపాధికి ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - బాపట్ల

దివ్యాంగుల ఉపాధికి ఉచిత శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు గుంటూరుకు చెందిన ఎనేబుల్ స్వచ్ఛంద సేవ సంస్థ డైరెక్టర్ సుజిత్ తెలిపారు. పట్టణంలోని ఒకటో వార్డు బేతని కాలనీలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధానంగా బెతనీ కాలనీలో దివ్యాంగులు, కుష్టు వ్యాధిగ్రస్తులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన వివిధ ఉత్పత్తుల తయారీలో శిక్షణ ఇచ్చేందుకు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చిన్న చిన్న పనులు ఇంటి వద్దే చేసుకోవడం ద్వారా ఇతరులపై ఆధారపడాల్సిన పనిలేకుండా జీవించగలిగే ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధిపై ఇచ్చే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆవు పులి దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు, జనసేన దివ్యాంగులు విభాగం నాయకులు గోగన ఆదిశేషు మాట్లాడుతూ బేతనీ కాలనీలో దివ్యాంగులు (కుష్టు వ్యాధిగ్రస్తులు), వృద్ధ మహిళలకు నెలనెలా బియ్యం, కందిపప్పు వంటి నిత్యావసర సరుకులు అందజేయాలని సంస్థ ప్రతినిధులను కోరారు. సంస్థ అందజేసే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సంస్థ సేవా భావాన్ని అభినందించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి మనోహర్, పఠాన్ మహమ్మద్ ఖాన్, బాలసుందర్, ప్రసాద్, బేతనీ దివ్యాంగులు, మహిళలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే స్వామికి వినతి పత్రంఅందజేస్తున్న అధ్యాపకులు

హాస్టల్ వసతి కల్పించాలని వినతి

ప్రజాశక్తి-కొండపి

కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం హాస్టల్ వసతి కల్పించాలని కళాశాల ప్రిన్సిపల్ ఎం.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు ఎమ్మెల్యే స్వామిని కోరారు. తూర్పు నాయుడు పాలెంలోని ఎమ్మెల్యే గృహంలో కలిసి సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. అనంతరం హాస్టల్ వసతి కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పేద విద్యార్థులు చదువుకుంటున్నట్లు తెలిపారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హాస్టల్ వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత విద్యార్థులు లేక పోవడంతో హాస్టల్‌ను మూసివేసినట్లు తెలిపారు. ఇప్పుడు కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులు చేరినట్లు తెలిపారు. దీంతో స్పందించి ఎమ్మెల్యే స్వామి ఉన్నతాధికారులతో ఫోన్ మాట్లాడి విద్యార్థుల సౌకర్యార్థం హాస్టల్ వసతి కల్పించాలని సూచించారు.



తైక్వాండో శిక్షణకు హాజరైన విద్యార్థులు

ముగిసిన తైక్వాండో శిక్షణ

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని కట్టావారిపాలెం గ్రామంలో గత నెల రోజులుగా వేసవి శిక్షణా తరగుతుల్లో భాగంగా తైక్వాండో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన వారికి బెల్టులు అందజేసేందకు పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం పసుపు , పచ్చ రంగు బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ తైక్వాండో శిక్షకులు ఉన్నం మారుతీ ప్రసాదు మాట్లాడుతూ మొత్తం 50 మంది విద్యార్థులకు తైక్వాండో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అందులో 18 మంది వైట్ బెల్ట్ నుంచి పసుపు గ్రేడ్ బెల్ట్ ,11 మంది పసుపు బెల్ట్ నుంచి పచ్చ గ్రేడ్ బెల్ట్ అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. అనంతరం గత ఏడు సంవత్సరాలుగా వేసవి సెలవుల్లో విద్యార్థులకు తైక్వాండో ,యోగా శిక్షణకు ఆర్థిక వనరులు సమకూరుస్తున్న ఎన్ఆర్ఐలు ధర్మవరపు ప్రసాదు, బెజవాడ వెంకట్, మన ఊరి వికాసం కార్యకర్తలను మారుతీ ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో శిక్షకులు కె.కిశోర్, లీలామైత్రి బాలాజీ , మన ఊరి వికాసం కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



నారా లోకేష్‌తో దామచర్ల సత్య

లోకేష్‌ను కలిసిన దామచర్ల సత్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను శుక్రవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో జోన్-1 ఇన్‌ఛార్జి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య శుక్రవారం మర్యాద పూర్తకంగా కలిసి సత్కరించారు. టిడిపి అధికారంలోకి రావడానికి యువతకి ఆదర్శంగా నిలిచిన లోకేష్‌ను తాను కలిసి సత్కరించినట్లు సత్య తెలిపాడు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న సర్పంచి తాటిపర్తి వనజ

శిలాఫలకం ఆవిష్కరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ పాలక మండల సభ్యులతో కూడిన శిలాఫలకాన్ని సర్పంచి తాటిపర్తి వనజ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జెవిజరామకోటయ్య, వార్డు సభ్యులు పడిదపు రవికుమార్, వలేటి రవిశంకర్‌రెడ్డి, పూనూరి నరేష్, అలా నాగమణి, తన్నీరు తిరుపతమ్మ, పొట్లూరు సునీత, పాదర్తి కోటేశ్వరరావు, గంజి సుబ్బారావు, షేక్ అబ్దుల్‌కరీం, తన్నీరు నాగేశ్వరరావు, షేక్ షకీరా, షేక్ షబీర, బేగం, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు బూచేపల్లి పరామర్శ

ప్రజాశక్తి-దర్శి

మండల పరిధిలోని తూర్పు వీరాయపాలెం గ్రామంలో టిడిపి నాయకుల దాడిలో గాయపడి ఒంగోలు లో చికిత్స పొందుతున్న వైసిపి కార్యకర్తలను దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితుల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరారు. అదేవిధంగా దొనకొండ మండలం సిద్దాయపాలెం గ్రామంలో టిడిపి నాయకుల దాడిలో గాయపడి ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతున్న వైసిపి కార్యకర్తను దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.



బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి

పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-కొండపి

పొగాకు సాగు అధిక శ్రమ, ఖర్చుతో కూడుకున్న పని అని, వాతావరణ పరిస్థితులను బట్టి అత్యధికంగా తక్కువ మరియు మధ్య రకం పొగాకు ఉత్పత్తి అయినట్లు కొండపి పొగాకు వేలం కేంద్రం నిర్వహణాధికారి సునీల్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు దక్కేలా చూడాలని పొగాకు కొనుగోలు దారులకు ఆయన విజ్ఞప్తి చేశాడు.అనంతరం పొగాకు రైతులతో మాట్లాడారు. ఒకరోజు ముందుగానే బోర్డును సందర్శించి ఎలాంటి గ్రేడులకు ఎలాంటి ధర లభిస్తుందో గమనించి ఆ ప్రకారమే పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకురావాలన్నారు. పచ్చిరొట్ట ఎరువుల ప్రాధాన్యతను వివరించి రైతులందరూ నేల సాంద్రతను పెంపొందించు కోవాలని తెలిపారు. అయ్యపరాజుపాలెం,నరసరాజుపాలెం, పెదకండ్లగుంట గ్రామాలకు చెందిన రైతులు 1.142 బేళ్లను శుక్రవారం అమ్మకానికి తెచ్చారు. అందులో 1,084 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 58 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.331, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర కిలో రూ.286.03 పైసలు పలికింది.



పొగాకు వేలం నిర్వహిస్తున్న జి.సునీల్‌కుమార్

పొగాకు బేళ్ల అమ్మకం

టంగుటూరు :టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం కిలో పొగాకు అత్యధిక ధర రూ.330 పలికినట్లు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. కె. ఉప్పలపాడు గ్రామానికి చెందిన రైతులు 974 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 892 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 83 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ. 330, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ. 278.58 పైసలు పలికింది. వేలంలో వివిధ కంపెనీలకు చెందిన 23 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి జోనల్ చైర్మన్ సుప్రజారెడ్డి రాజీనామా

ప్రజాశక్తి-శింగరాయకొండ



ఎపిఎస్ఆర్‌టిసి నెల్లూరు జోనల్ చైర్మన్ బత్తుల సుప్రజారెడ్డి తమ చైర్మన్ పదవికి శుక్రవారం రాజీనామా చేశారు. వైసిపి ఓటమిపాలై టిడిపి అధికారంలోకి రావటంతో తమ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సుప్రజారెడ్డి హయాంలో అనేక అభివద్ధి చేపట్టారు. ప్రయాణికుల సౌకర్యర్థమై పాకల నుంచి ఒంగోలునకు నూతన బస్సు సర్వీసు, పొదిలి నుంచి వేమవరం మీదుగా కనిగిరికి బస్సు సర్వీసు, కందుకూరు నుంచి రావులకొల్లు చుట్టుప్రక్కల గ్రామాల మీదుగా హైదరాబాద్‌నకు బస్సు సర్వీసు ఏర్పాటు చేయించారు. శింగరాయకొండ బస్టాండ్‌లో రూ. 72 లక్షల రూపాయల ప్రభుత్వం నిధులతో ఆధునీకరణ పనులు చేపట్టారు. శింగరాయకొండ బస్టాండ్‌నుంచి దూరప్రాంత ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించారు. వివిధ గ్రామాలకు స్కూలు విద్యార్థుల సౌకర్యార్థం ఆర్‌టిసి బస్సులు ఏర్పాటు చేశారు. కందుకూరు, ఒంగోలు, నెల్లూరు డిపోల నుంచి హైదరాబాద్‌కు నూతన సర్వీసులు ప్రారంభించడం. తమ పరిధిలోని పలు ఆర్‌టిసి డిపోలను సందర్శించి అక్కడ సమస్యలను తెలుసుకొని ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

ప్రజాశక్తి -కనిగిరి

పార్టీ కోసం అహర్నిశలు కషి చేసిన ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకుడికి అండగా ఉంటానని వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో వైసిపి కార్యకర్తలు, నాయకుల శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడొద్దని అందరికి అండగా ఉంటానని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసిన 92,441 వేలమంది ప్రజలకు ధన్యవాదాలు తెలిపాడు. ప్రజలకు వైసిపి ఎప్పుడు అండగా ఉంటుందని, పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. రాబోవు ఐదేళ్లు కార్యకర్తలకు అందుబాటులో ఉండి కష్టపడి పని చేస్తానని ఆయన తెలిపారు. కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దని అధికారం ఎవరికి శాశ్వతం కాదన్నారు. నైతికంగా మనమే విజయం సాధించామన్నారు. టిడిపి ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

రాఘవరెడ్డిని కలిసిన నాయకులు

ప్రజాశక్తి-కొండపి

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీని వాసులరెడ్డి తనయుడు రాఘవరెడ్డిని టిడిపి మండల నాయకులు శుక్రవారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడూత తాను యువతకు ఎప్పుడు అండదండగా తెలిపారు. రాఘవరెడ్డికి అభినందనలు తెలిపిన వారిలో బూదవాటి సోమయ్య, దేపూరి సుబ్బారావు, దేపూరి మస్తాన్, మునగల జాను, దాసిరెడ్డిపాలెం వెంకటేశ్వర్లు, వీరమోసు మస్తాన్. టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



మాగుంట రాఘవరెడ్డితో టిడిపి నాయకులు

అందరికీ అందుబాటులో ఉంటా

టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఓట్ల వేటలో స్వల్ప తేడాతో ఓటమి చెందినా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శుక్రవారం ఆయన యర్రగొండపాలెం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఐదు మండలాల కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి పని చేసిన ప్రతి కార్యకర్తా ఆర్థికంగా నిలదొక్కుకునేలా నిస్వార్థంగా పాటు పడతానని చెప్పారు. ఇప్పటి వరకు ఇతర పార్టీల్లో పని చేసి అధికారం మనకు రావడంతో మన దగ్గరకు వచ్చి వంగివంగి దండాలు పెట్టే వారిని దగ్గరకు తీసుకునే ప్రసక్తే లేదని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో తిరుగులేని మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో పాటు కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడటానికి కీలకపాత్ర పోషిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో నియోజకవర్గంలో శాశ్వతమైన పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో గత పాలకుల వల్ల జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. అందుచేత ప్రతి మండలంలో అవసరమైన పనులు చేపట్టి ప్రజలకు అండగా ఉంటానన్నారు.


మాట్లాడుతున్న టిడిపి ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు

కార్యకర్తలు కూడా గతంలో తనకు ఎలాంటి సహకారం అందించారో అదే విధంగా సహకరించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, మంత్రూనాయక్, బాలు నాయక్, సత్యనారాయణ గౌడ్, కొత్తమాసు సుబ్రమణ్యం, కోటయ్య, షేక్ మస్తాన్‌వలి, క్రిష్టయ్య, వేగినాటి శ్రీనివాస్, కె భాస్కర్, దొంతా వెంకట్రావు గౌడ్, మెడబలిమి అచ్యుతరావు, షేక్ వలి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

వైపాలెంలో టీడీపీ సంబరాలు

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌డీఏ కూటమి ప్రభంజనం సృష్టించి భారీ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో శుక్రవారం యర్రగొండపాలెం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం ఎదుట టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రానికి పట్టిన శని విరుగడయిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకు పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పయిడిమర్రి కిషోర్, గోళ్ల సుబ్బారావు, యనమలశెట్టి సుబ్బారావు,


సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు


మెడబలిమి అచ్యుతారావు, యక్కలి ప్రసాదు, ఇమ్మడిశెట్టి భాస్కర్, బొల్లా ధనవంతు, శివకృష్ణ, మేడ కిరణ్, చేదూరి కిషోర్, బొందలపాటి నాగేంద్ర, తోటా మహేష్ నాయుడు, కాశయ్య, వెంకటేశ్వర్లు, ఖాసిం, గురిజేపల్లి జిలాని తదితరులు పాల్గొన్నారు.


ఇష్టకామేశ్వరి చెంచు గూడేన్ని సందర్శించిన వైద్య బృందం

ఇష్టకామేశ్వరి చెంచు గూడెంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల ఇష్టకామేశ్వరి చెంచు గూడేన్ని జిల్లా వైద్య విధాన పరిషత్ సమన్వయకర్త డాక్టర్ ఎస్ఎన్ మూర్తి శుక్రవారం సందర్శించారు. పాలుట్ల ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో ఇష్టకామేశ్వరి చెంచుగూడెంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. వైద్యులకు పలు సూచనలు చేశారు. చెంచులతో మాట్లాడారు. ప్రస్తుత సీజన్‌లో ప్రబలే వ్యాధుల పట్ల వారికి అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మాధవీలత, నలగాటి వెంకట్రామయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే స్వామిని సత్కరించిన టీడీపీ నాయకులు

ఎమ్మెల్యే స్వామికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు: హ్యాట్రిక్ విజయం సాధించిన కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామిని శుక్రవారం సంతనూతలపాడు టీడీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టంగుటూరు మండలం తూర్పు నాయుడు పాలెంలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సంతనూతలపాడు మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఆర్‌వి సురేష్‌బాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు తదితరులు పాల్గొన్నారు.


శ్రీశైలం ఆలయంలో ముత్తుముల అశోక్‌రెడ్డి తదితరులు

శ్రీశైలంలో గిద్దలూరు ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గిద్దలూరు: శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి దర్శించుకున్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం ఆయన శ్రీశైలం మల్లికార్జున స్వామిని తన అనుచరులతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నంది శ్రీనివాసులు, సురేష్‌రెడ్డి, గోడి ఓబుల్‌రెడ్డి, దూదేకుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్


జయరాజ్

తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బహుజన సమాజ్ పార్టీ నాయకుడు ఇసుకల జయరాజ్ తెలుగుదేశం పార్టీకి విజ్ఞప్తి చేశారు. గత మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు బహుజన్ సమాజ్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన తనను గుర్తించి దాదాపు రెండు వేల ఓట్లతో ఆదరించారని, అందుకు నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలతో ఉంటూ గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు.

రెండు దశాబ్దాల అనంతరం

ఎగిరిన టిడిపి జెండా

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్



గిద్దలూరు నియోజకవర్గంలో రెండు దశాబ్దాల తరువాత తెలుగదేశం పార్టీ జెండా ఎగిరింది. ఈ నియోజకవర్గం మొదటి నుంచీ కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉండేది. వైసిపి ఏర్పడిన తరువాత ఆ పార్టీకి కంచుకోటగా మారింది. ప్రస్తుతం రెండు దశాబ్దాల తర్వాత టిడిపి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి గెలుపొంది గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన పిడతల రంగారెడ్డి తనయుడు పిడతల విజయ్ కుమార్‌రెడ్డి 1999లో టిడిపి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన మరణానంతరం 2001లో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన భార్య పిడతల సాయికల్పన టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అప్పటి నుంచి ఇప్పటివరకు రెండు దశాబ్దాలుగా గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పరిస్థితులు అనుకూలించలేదు. 2004లో కాంగ్రెస్ పార్టీ నుంచి పగడాల రామయ్య, 2009లో పిఆర్‌పి నుంచి అన్నా రాంబాబు, 2014లో వైసిపి నుంచి ముత్తుముల అశోక్‌రెడ్డి, 2019లో వైసిపి నుంచి అన్నా రాంబాబు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. తాజాగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో ముత్తుముల అశోక్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడంతో ఆ పార్టీ పూర్వ వైభవం సంతరించుకున్నట్లయింది. దీంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

సర్వేలను నమ్మారు.. చతికిల పడ్డారు

ప్రజాశక్తి-కురిచేడు: ఎలక్షన్లలో గెలుపు ఓటములపై మండలంలోని రెండు ప్రధాన పార్టీల నాయకులు లక్షలకు లక్షలు పందేలు కాసి నష్టపోయారు. గత నెల 13వ తేదీన జరిగిన ఎన్నికల్లో దర్శి నియోజకవర్గానికి టిడిపి నుంచి గొట్టిపాటి లక్ష్మి, వైసిపి నుంచి బూచేపల్లి శివప్రసాదరెడ్డి పోటీ చేసిన సంగతి పాఠకులకు విదితమే. వీరి గెలుపుపై నాయకులు లక్ష రూపాయలకు, లక్షా డెభ్బయ్ వేల రూపాయలు ఇచ్చే విధంగా ఒప్పందాలు చేసుకొని నగదును మధ్యవర్తుల వద్ద ఉంచారు. ఇటీవల కాలంలో ఆరా మస్తాన్ విడుదల చేసిన ఎగ్జిట్ పోల్స్ ఆధారంగా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వమే వస్తుందని తేల్చి చెప్పడంతో వైసిపి నాయకులకు పట్టపగ్గాలు లేకుండా పోయాయి. దీంతో అందినకాడల్లా అప్పు తెచ్చి పందెం కాశారు. డబ్బు అందని సమయంలో తమ సొంత భూములను పందెంగా పెట్టారు. ఓట్ల లెక్కింపులో దర్శి అభ్యర్థి గెలుపు దోబూచులాడటంతో ఇక్కడ పందెం కాసిన వారిలో అలజడి మొదలైంది. తీరా లెక్కింపుల్లో వైసిపి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి గెలుపొందారని ప్రకటించడంతో గొట్టిపాటి లక్ష్మి గెలుస్తుందని పందెం కాసిన వారు తమ డబ్బులను పోగొట్టుకున్నారు. అలాగే రాష్ట్రంలో రెండోసారి వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని, జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తాడని సర్వేలను నమ్మి పందెం కాసిన వైసిపి నాయకులు తాము పెట్టిన పొలాలు, అధిక భాగం నగదు కోల్పోయి ఆర్థికంగా నష్టపోయారు.

చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే బిఎన్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లను సంతనూతలపాడు నూతన ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, ఆయన సోదరుడు అనిల్ కుమార్‌లు గురువారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి అద్భుతమైన ఘన విజయం సాధించడం పట్ల అధినేతకు ఎమ్మెల్యే బిఎన్ సోదరులు సంయుక్తంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతనూతలపాడులో అత్యధిక మెజారిటీతో విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను అధినేత చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన యువనేత నారా లోకేష్‌ను కలిశారు. ఘన విజయం సాధించినందుకు ఇద్దరూ ఒకరి నొకరు పరస్పరం అభినందించు కున్నారు. సంతనూతల పాడు


లోకేష్‌తో విజయ్ కుమార్


చంద్రబాబుకు బొకే ఇస్తున్న విజయ్ కుమార్

నియోజకవర్గం భారీ మెజారిటీ సాధించడం పట్ల విజయ్ కుమార్‌ను లోకేష్ అభినందించారు. బాపట్ల పార్లమెంటు పరిధిలో అన్ని స్థానాలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడానికి కృషి చేసిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ మాట్లాడుతూ అపార అనుభవం ముందుచూపుతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందన్నారు. అనంతరం పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం!

ఉపాధి కూలీలకు రూ.600 ఇవ్వాలి: వ్యకాసం

ప్రజాశక్తి-సంతనూతలపాడు


కూలీలతో మాట్లాడుతున్న వ్యకాసం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు

నిత్యాసర సరుకుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి కూలీలకు కనీస వేతనం రోజుకి రూ.600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని గురవారెడ్డి పాలెం గ్రామంలో శుక్రవారం ఉపాధి కూలీల దగ్గరకెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి కూలీలలందరికీ పలుగు పారలు ఇవ్వాలని అన్నారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరల కారణంగా జీవనం సాగించటం కష్టంగా మారిందన్నారు. మనిషి చేయగలిగిన శక్తిని దృష్టిలో పెట్టుకొని ఉపాధి కూలి రేటును పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఏటా నిధులు తగ్గిస్తూ వస్తున్నారని, ప్రభుత్వాలు ఈ పథకాన్ని క్రమేపీ నిర్వీర్యం చేయాలని చూస్తున్నాయని వెంకటేశ్వర్లు అన్నారు. కార్యక్రమంలో పాలేటి ఆనందరావు, కొండ్రాజు జయరాం, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



సరికొండ వెంకటప్పల రాజు దంపతులు

ఈ ప్రభుత్వంలోనైనా ఇంటి స్థలం వచ్చేనా?

ప్రజాశక్తి - పంగులూరు

ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తామని మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గతంలో చెప్పిన మాటలు నమ్మి తనకు ఇంటి స్థలం వస్తుందని ఆశపడి ఐదేళ్లపాటు అధికారుల చుట్టూ తిరిగిన సరికొండ వెంకట అప్పలరాజుకు నిరాశే మిగిలింది. కొత్తగా వచ్చిన టిడిపి ప్రభుత్వంలోనైనా తనకు ఇంటి స్థలం ఇస్తారా? అనే ఆశతో ఆయన ఎదురు చూస్తున్నాడు. అధికారులు, నాయకులకు తనపై జాలి కలుగుతుందేమోనని ఆశిస్తున్నారు. మండలంలోని బైట మంజులూరుకు చెందిన 62ఏళ్ళ వెంకట అప్పలరాజుకు గ్రామంలో కనీసం ఇంటి స్థలం కూడా లేదు. సెంటు భూమి గానీ, ఆస్తిపాస్తులు గాని లేవు. ఇటీవల కాలం వరకు పొగాకు గ్రేడింగ్ పనికి వెళ్లిన ఆయన భార్య కుసుమాంబ వయసు పైబడి అనారోగ్యంతో ఆ పనికి వెళ్లలేకపోతుంది. వెంకట అప్పలరాజు అతని భార్య కుసుమాంబ ఇద్దరూ తమకు వచ్చే పెన్షన్ మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆయనకు తండ్రి ద్వారా సంక్రమించిన ఐదు సెంట్ల స్థలాన్ని తన ఇద్దరు కుమార్తెలకు పంచి ఇచ్చాడు. ప్రస్తుతం పెద్ద కుమార్తె స్థలంలో రెండు రేకులతో నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నారు. స్థలం కాళీ చేసి వెళ్ళమంటే తమ పరిస్థితి ఏమిటని భార్యా, భర్తలు దిగాలు పడుతున్నారు. గ్రామంలో ఇచ్చే జగనన్న కాలనీల్లో ఇట్టి స్థలం రాక అధికారుల చుట్టూ తిరిగి విసిగి వేసారిన వెంకట అప్పలరాజు తాడేపల్లిలోని సిఎం పేషీకి వెళ్లి తన సమస్యను వివరించి అధికారులకు అర్జీలు ఇచ్చాడు. అధికారులు ఆయన గోడివిని ప్రకాశం జిల్లా కలెక్టర్‌కు సిఫార్సు చేశారు. తన ఇంటి సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. రెండేళ్లు గడిచినా అధికారులు ఎవరూ పట్టించుకోలేదని వృద్ధ దంపతులు "ప్రజాశక్తి" ముందు వాపోయారు. గ్రామంలోని జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు ఉన్న వాళ్ళకి ఇచ్చారని, కొన్ని కుటుంబాలకు రెండు, మూడు ఇళ్ల స్థలాలు కూడా ఇచ్చారని, నిలువ నీడలేని తనకు మాత్రం ఇంటి స్థలం ఇవ్వలేదని వాపోయారు. కొత్త ప్రభుత్వంలోనైనా అధికారులు, నాయకులు తనను గుర్తించి ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు.



వర్షంతో ముస్లిం కాలనీలో రోడ్లపై ప్రవహిస్తున్న నీరు

ఇంకొల్లులో పిడుగులతో కూడిన వర్షం

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఇంకొల్లు పరిసర గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం 4గంటల సమయంలో పిడుగులతో కూడిన వర్షం కురిసింది. ఒక మోస్తరు వర్షం పడటంతోనే గ్రామంలోని వీధులు జలమయం అయ్యాయి. స్థానిక ముస్లింపేట, అంబేద్కర్ నగర్, గంగవరం రోడ్డులోని ప్రధాన రోడ్లు నీటితో నిండాయి. సైడు కాలవల్లో మురుగు నీటి పారుదల సక్రమంగా లేకపోవడంతో ఒక మోస్తర వర్షం కురిసిన కూడా నీరు కాలువల్లో ప్రవహించకుండా రోడ్లపై పారుతున్నాయి. దీనితో పాదచర్లు, గృహస్థులకు వర్షాకాలం తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. ఒక రకమైన వాన పడితే ముస్లిం కాలనీలో చెరువుకు వెళ్లాల్సిన మురుగు నీరు గృహాలలోకి ప్రవహించే పరిస్థితి ఏర్పడింది. ఇళ్లముందు మురుగునీళ్లు చేరడంతో ఇంటి నుండి బయటికి రావాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని కాలనీ వాసులు చెబుతున్నారు. స్థానిక పంచాయతీ అధికారులు, పాలకవర్గం స్పందించి సక్రమంగా మురుగునీరు కాలువల్లో వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

46 శాతం నేర చరిత్ర ఉన్న ఎంపీలు

◆93శాతం కోటీశ్వరులైన ఎంపిలు, ◆ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబ ఆరోపణ



ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబ

ప్రజాశక్తి - బాపట్ల

లోక్ సభకు నూతనంగా ఎన్నికైన ఎంపీల్లో 46శాతం మంది నేరచరిత్ర ఉన్నవాళ్లేనని రికార్డులు వెల్లడిస్తున్నాయని ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వారిలో 31శాతం మంది తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొం టున్నారని తెలిపారు. ఎంపీల నేర చరిత్ర 2009 నుండి క్రమేపి పెరుగుతూ వస్తోందని పేర్కొన్నారు. 2009లో 30శాతం మంది ఎంపీలు నేరచరితులుగా ఉంటే, 2014లో 34 శాతం మంది నేరచరితులు ఉన్నారని తెలిపారు. 2019లో ఈ శాతం 43కి పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం 2024లో 46 శాతానికి పెరగడం ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. బిజెపి ఎంపీల్లో 39 శాతం మంది నేర చరిత్ర కలిగి ఉండగా, కాంగ్రెస్ ఎంపీలలో 49శాతం, టిడిపి ఎంపీల్లో 50 శాతం, వైసిపి ఎంపీల్లో 25శాతం మంది నేర చరిత్ర కలిగి ఉన్నారని తెలిపారు. నూతన ఎంపీల్లో 93 శాతం మంది కోటీశ్వరులు ఉన్నారని తెలిపారు. వీరి సగటు ఆస్తి విలువ రు.46.34 కోట్లుగా ఉందని తెలిపారు. 2009లో 58శాతం మంది కోటీశ్వరులు ఉండగా అది 2014లో 82శాతానికి పెరిగిందని తెలిపారు. 2019లో 88 శాతానికి చేరుకోగా 2024లో కోటీశ్వరుల సంఖ్య 93శాతం అయిందని తెలిపారు. బిజెపి ఎంపీల్లో 95శాతం మంది కోటీశ్వరులు కాగా, కాంగ్రెస్ ఎంపీల్లో 93శాతం మంది కోటీశ్వరులు ఉన్నారని తెలిపారు. టిడిపి ఎంపీల్లో నూటికి నూరు శాతం మంది కోటీశ్వరులుగా ఉన్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయని తెలిపారు.

వేగంగా మారిన రాజకీయ పరిణామాలు

ప్రజాశక్తి - వేమూరు

ఇటీవల జరిగిన ఎన్నికల్లో నియోజకవర్గంలోని పరిణామాలు వేగంగా మారాయి. అంచనాలకు మించి ఫలితాలు రావడంతో ఒక్కసారిగా ఇరుపార్టీల నాయకత్వం ఆవాక్కయ్యారు. ఎవరు ఊహించని విధంగా నియోజకవర్గంలో ఫలితాలు రావడంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుకోగా వైసిపి శ్రేణుల్లో తీవ్ర నైరాస్యం నెలకొంది. చుండూరు మండలంలో టిడిపికి 15,861 ఓట్లు రాగా వైసిపి 16,153 ఓట్ల లభించాయి. దీంతో ఆ మండలంలో వైసిపికి 292 నోట్లు మెజారిటీ లభించింది. అమర్తలూరు మండలంలో 16,700 ఓట్లు టిడిపికి రాగా వైసీపీకి 14,684 ఓట్లు లభించాయి. ఈ మండలంలో టిడిపికి 2016 మెజార్టీ లభించింది. వేమూరు మండలంలో టిడిపికి 17,215 ఓట్లు రాగా వైసీపీకి 12,707 ఓట్లు దక్కాయి. అంటే టిడిపికి 4508 మెజార్టీ లభించింది. కొల్లూరు మండలంలో టిడిపికి 23,039ఓట్లు దక్కగా వైసీపీకి 14,980 ఓట్లు వచ్చాయి. ఈ మండలంలో టిడిపికి 8059 మెజారిటీ లభించింది. భట్టిప్రోలు మండలంలో టిడిపికి 20,856 ఓట్లు రాగా వైసీపీకి 13,631 కోట్లు వచ్చాయి. ఇక్కడ టిడిపికి 725ఓట్లు మెజారిటీ దక్కింది. నియోజకవర్గ వ్యాప్తంగా పోలైన పోస్టల్ బ్యాలెట్లలో వైసీపీకి 746 ఓట్లు రాగా టిడిపికి 1251 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వచ్చాయి. దీంతో టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబుకు 21,506 ఓట్ల మెజారిటీ లభించినట్లయిది.

వైసిపి ఓటమికి గల కారణాలపై సమీక్ష

నియోజకవర్గంలో వైసిపి ఓటమి పాలు కావడనికి కారణాలపై పోటీ చేసిన అభ్యర్థి వరికూటి అశోక్ బాబుతో నియోజకవర్గ స్థాయి నాయకులు సమీక్షిస్తున్నారు. గత నాలుగు నెలలుగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకునే అవసరమైన వాటిని అక్కడికక్కడే పరిష్కరించిన అశోక్ బాబుకు ఓట్లు ఎందుకు లభించలేదనే కారణాలపై విశ్లేషణ చేస్తున్నారు.

పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంచాలి

ప్రజాశక్తి - బాపట్ల



విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న నిర్వాహకులు

విద్యార్థి దశ నుండే బాల, బాలికల్లో గ్రంథాలయాల్లో పుస్తక పఠణం పట్ల ఆసక్తి పెంచాలని ఎవివి హై స్కూల్ ఇన్చార్జి హెచ్‌ఎం సత్యవతి అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ సందర్భంగా ఆమె మాట్లాడారు. పుస్తక పఠనం ద్వారా ఎంతో ప్రయోజకులు అతారని అన్నారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కోకాని ఒక మంచి పుస్తకం కొనుక్కోవాలని పెద్దలు చెప్పిన సూక్తులను వివరించారు. ఒక మంచి పుస్తకం చదవడం వల్ల విద్యార్థి తన మేధాశక్తికి మరింత పదును పెట్టగలరని అన్నారు. కథల పుస్తకాలు చదవడంతో ఆ కథలోని నీతిని తెలుసుకొని ఎలా ప్రవర్తించాలో తెలుసుకుంటారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు సెల్ ఫోన్లకు బానిసలు కావడంతో పుస్తక పఠనం తగ్గిపోతోందని అన్నారు. ఫోన్లకు బానిసలు కాకుండా గ్రంథాలయంలో విజ్ఞానాన్ని పెంచే పుస్తకాలు చదువుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయి బాబు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు వేసవి సెలవుల్లో గ్రంథాలయాల్లో పుస్తకాలు చదువుకోవటానికి ఈ క్యాంపు ఎంతో ఉపయోగమని అన్నారు. దీంతో ఎంతో మంది జాతీయ నాయకుల జీవిత చరిత్రను విద్యార్థులు తెలుసుకోవడానికి ఉపయోగపడ్డాయని అన్నారు. వేసవి శిక్షణకు హాజరైన విద్యార్థినీ, విద్యార్థులకు నీతి కథల పుస్తకాలను అందజేశారు. గ్రంథాలయంలో జరిగిన వేసవి విక్షణకు రిసోర్స్ పర్సన్లుగా చీరాల వెంకటేశ్వరరెడ్డి, జి వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, నరసింహారావు వ్యవహరించారు. గ్రంథాలయ అధికారి ఎ శివాజీ గణేషన్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాను ప్రకాష్ ,సాంబశివరావు, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - నిజాంపట్నం

నాటు సారా తయారీకి ఉపయోగించే 800లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని నగరం సెబ్ సీఐ అర్‌యువిఎస్ ప్రసాద్ తెలిపారు. మండలంలోని దిండి పంచాయతీ పరిధిలోని అదవల గ్రామం తూర్పు దిక్కున ఒక కిలో మీటర్ దూరంలోని మడ అడవుల ప్రాంతంలో దాడులు నిర్వహించి సుమారు 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని చెప్పారు. నగరం సెబ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా నాటు సారా తయారు చేసిన, అమ్మకాలు జరిపిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాచారం తమదృష్టికి తెచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఈ దాడిలో సెబ్ సిబ్బంది చిలక రాజు, శివప్రసాద్, గోపికృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోపిదేవి వెంకటరమణరావు

అధికారం శాశ్వతం కాదు

ఎంపి మోపిదేవి వెంకట రమణారావు

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సర్వసాధారణమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణరావు అన్నారు. తన స్వగృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీకి అధికారం శాశ్వతం కాదన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టినా, లబ్ధి పొందిన ప్రజలు ఎవ్వరు ఊహించిన విధంగా తీర్పునిచ్చారని చెప్పారు. ఫలితాలు అంచనా వేసుకుని పాలనలోని లోటు పాట్లను అధ్యయనం చేసి మళ్లీ పార్టీని బలోపేతం చేసేందుకు జగన్మోహన్‌రెడ్డి సమాయత్తం అయ్యారని తెలిపారు. రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఫలితాలు వెలువడిన దగ్గర నుండి వైసిపికి చెందిన కుటుంబాలపై దాడులకు పాల్పడటం విచారకరమని అన్నారు. టిడిపి శ్రేణులు గ్రామీణ ప్రాంతాల్లో అశాంతిని కలుగజేసే విధంగా శాంతి భద్రతలకు విగాతం కలిగిస్తూ వైసిపి శ్రేణులపై దాడులకు పాల్పడటం బాధాకరమని అన్నారు. అధికారం శాశ్వతం కాదని, సంయమనం పాటించాలని చెప్పారు. వైసీపీ కార్యకర్తలు మనోధర్యం కోల్పోకుండా ఉండాలని అన్నారు.



శ్రీశైలం మల్లిఖార్జునస్వామిని దర్శించుకున్న నాయకులు

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని వింజనంపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీశైలంలో పర్చూరు ఎంఎల్‌ఎగా ఏలూరి సాంబశివరావు 3వ సారి గెలుపొందినకు ప్రత్యేక పూజలు చేసి మొక్కు తీర్చుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్బారావు, శ్రీను, వెంకటేశ్వర్లు ఉన్నారు.



కొండయ్యను సన్మానిస్తున్న సూరగాని దంపతులు

కొండయ్యకు సూరగాని సత్కారం

ప్రజాశక్తి - చీరాల

అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన ఎంఎల్‌ఎ ఎంఎం కొండయ్యను మునిసిపల్ 5వ వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మీ, నరసింహారావు దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేశారు. అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు తాము కలసి పనిచేయటంలో ముందుంటామని అన్నారు. అభివృద్ధికి కృషి చేసి ప్రజల మన్ననలు పొందుతూ ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.



షేషెంట్లకు అందుతున్న సేవల గురించి తెలుసుకుంటున్న డిసిహెచ్ఎస్ మూర్తి

పెద్దదోర్నాల వైద్యశాలలో డిసిహెచ్ఎస్ తనిఖీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఎస్ఎన్.మూర్తి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. నవజాత శిశుసెంటర్‌ను సందర్శించారు. అన్ని వార్డులనూ పరిశీలించారు. హాస్పటల్లోని సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించాలన్నారు. రోగులకు అందుతున్న సేవలను చూసి.. సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పెద్దదోర్నాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఇన్‌ఛార్జి డాక్టర్ టి.వైద్యసంజీవ్, వైద్య సిబ్బంది డాక్టర్ అరుణ్ సాగర్, డాక్టర్ లావణ్య, డాక్టర్ కళా సంధ్య, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, హెడ్ నర్స్ ఎలిజబెత్, ఫార్మసిస్ట్ పిచ్చిరెడ్డి, ఆరోగ్యమిత్ర ఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డిఇఒ సుభద్రమ్మ

చదువుతోనే ఉన్నత స్థాయికి..

జిల్లా విద్యాశాఖాధికారి డి.సుభద్రమ్మ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

చదువు వల్ల మనిషి సమాజంలో ఎంతో ఉన్నతస్థాయికి ఎదుగుతారని జిల్లా విద్యాశాఖాధికారి డి.సుభద్రమ్మ తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి అధ్యక్షతన జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఇఒ సుభద్రమ్మ మాట్లాడారు. ఉపాధ్యాయులు నిత్యం విద్యార్థులతో ఉంటారు కనుక.. వారికి గ్రంథాలయం పట్ల అవగాహన కలిగించి.. పిల్లలకు చక్కటి విషయాలు బోధించగలిగారని తెలిపారు. మరో ముఖ్యఅతిథిగా మేఘా ఇ.యన్.టి. హాస్పిటల్ వైద్యులు కొర్రపాటి సుధాకర్ మాట్లాడారు. ముందుగా గ్రంథాలయ ప్రాంగణంలో ఉన్న సరస్వతీ దేవి విగ్రహానికి పూల మాల వేసి కార్యక్రమం ప్రారంభించగా, తదుపరి వేసవి విజ్ఞాన శిబిరంలో పిల్లలు నేర్చుకున్న వివిధ అంశాలతో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, దోస్తీ ఫౌండేషన్ ఛైర్మన్ షేక్.మహబూబ్, గ్రంథాలయ సిబ్బంది డి సందీప్, యం.శివకుమారి, యస్.అనిల్ బాబు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య పాల్గొన్నారు.

'కూచిపూడి'లో అద్భుత ప్రతిభ కనబరిచిన

జ్ఞానశ్రీకి శివం పౌండేషన్ అభినందనలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు, సంతపేటలోని శివం శరణాలయంలో కూచిపూడి నాట్యంలో అద్భుత ప్రతిభ చూపిన చిన్నారి జ్ఞానశ్రీని అభినందిస్తూ శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఒంగోలు వాస్తవ్యులు ఆళ్ళ హారికష్ణ – సుప్రజ దంపతుల చిన్న కుమార్తె జ్ఞానశ్రీ చిన్నతనంలోనే కూచిపూడి నత్యంలో నాట్య మయూరి అవార్డు. ఆస్కార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, నేషనల్ బాలరత్న అవార్డు, నేషనల్ నాట్య రత్న అవార్డు. లిటిల్ చాంప్ అకాడమీ ఆఫ్ ఇండియా వారి సరస్వతి, నటరాజ అవార్డులు పొందిందన్నారు. జ్ఞానశ్రీకి పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డాన్స్ టీచర్ డాక్టర్ పావని, శివం పౌండేషన్ ఛైర్మన్ గొల్లపూడి శ్రీహరి మాట్లాడారు. ఈ సందర్భంగా శివం శరణాలయంలోని వద్ధులకు పండ్లు, భోజనం నగరంలోని పేదలకు 300 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో జ్ఞాన శ్రీ బంధుమిత్రులతో పాటు మల్లవరపు శ్రీనివాసరావుచౌదరి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



జ్ఞానశ్రీని సత్కరిస్తున్న మారెళ్ల సుబ్బారావు

అసెంబ్లీకి వెళ్లే..

ఆ ఐదుగురూ 'కొండపి' వాళ్లే..

- ఈ నియోజకవర్గానికి చెందిన 8 మంది పోటీ..
- వీరిలో ఐదుగురు ఎమ్మెల్యేలుగా ఎన్నిక



జనార్ధన్



స్వామి



ఎంఎం.కొండయ్య



గంటా శ్రీనివాసరావు



తాటిపర్తి చంద్రశేఖర్

ప్రజాశక్తి-శింగరాయకొండ

అసెంబ్లీ ఎన్నికల్లో కొండపి నియోజకవర్గానికి చెందిన వాళ్ళు ప్రకాశం, బాపట్ల, నెల్లూరు విశాఖపట్నంలో ఎన్నికల్లో పోటీ పడ్డారు. కొండపి నియోజకవర్గానికి చెందిన మొత్తం ఎనిమిది మంది తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల నుంచి పోటీ చేశారు. వీరిలో ఐదుగురు విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు. ముగ్గురు ఓటమి పాలై ఇళ్లకు చేరారు. కొండపి నియోజకవర్గంలో టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెంకు చెందిన దామచర్ల జనార్దన్‌రావు ఒంగోలు అసెంబ్లీకి తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. తూర్పునాయుడుపాలేనికే చెందిన డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలుగుదేశం పార్టీ నుంచి కొండపి అసెంబ్లీకి పోటీ చేసి.. గెలుపొందారు. శింగరాయకొండకు చెందిన తాటిపర్తి చంద్రశేఖర్ వైసిపి నుంచి పశ్చిమ ప్రాంతమైన యర్రగొండపాలెంలో పోటీ చేసి.. మొదటిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు. ఇంకొకరు జరుగుమల్లి మండలం, కామేపల్లి గ్రామానికి చెందిన గంటా శ్రీనివాసరావు విశాఖ జిల్లాలోని భీమిలి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. మరొక వ్యక్తి పొన్నలూరు మండలం, మాలపాడు గ్రామ పంచాయతీలోని మూలేవారి పాలనకు చెందిన మద్దులూరి మాలకొండయ్య తెలుగుదేశం పార్టీ తరపున బాపట్ల జిల్లా, చీరాల నియోజకవర్గం నుంచి గెలుపొందారు. కొండపి నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందిన ఐదుగురిలో నలుగురు తెలుగుదేశం పార్టీ కాగా ఒకరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించారు. మిగతా ముగ్గురూ పోటీ చేసి ఓటమిపాలయ్యారు. టంగుటూరు మండలం, కొణిజేడు గ్రామానికి చెందిన బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. టంగుటూరు మండలం శివపురం గ్రామానికి చెందిన బుర్రా మధుసూదన్ యాదవ్ నెల్లూరు జిల్లా, కందుకూరు నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓడిపోయారు. టంగుటూరు మండలం కారుమంచి గ్రామానికి చెందిన వరికూటి అశోక్‌బాబు బాపట్ల జిల్లా, వేమూరు నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓటమిపాలయ్యారు. మొత్తం నియోజకవర్గానికి చెందిన ఎనిమిది మంది పోటీ చేయగా.. వీరిలో ఐదుగురు అసెంబ్లీకి వెళుతున్నారు.

విద్య, వసతి దీవెనపై సమీక్ష

ప్రజాశక్తి-త్రిపురాంతకం

హాస్టల్ అడ్మిషన్లు, విద్యా దీవెన, వసతి దీవెనపై మండలంలోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లతో త్రిపురాంతకంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ హాల్‌లో శుక్రవారం మార్కాపురం ఏఎస్‌డబ్ల్యూవో ఎన్‌వి అరుణ కుమారి సమీక్షా సమావేశం నిర్వహించారు. 2024–25 విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి మొదలవుతున్నందున మండలంలోని ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాల అడ్మిషన్లు నూరు శాతం భర్తీ అయ్యేలాగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. వసతి గృహాలలో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఎస్సీ 70, హెచ్‌సి 12, బీసీ 9, ఎస్టీ 5, ఓసీ 4 నిష్పత్తిన వసతి గృహాలలో ప్రవేశం కల్పిస్తునందున విద్యార్థులు చేరేలా కృషి చేయాలన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన దరఖాస్తులు పెండింగ్ లేకుండా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంఈవో పి ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు వేసవిలో గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని చెప్పారు. గ్రంథాలయాల ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు చెప్పారు. ఎన్ని ఛానల్స్ వచ్చినా, మీడియా విస్తారంగా పెరిగినా పుస్తకానికి ఎంటువంటి భంగం ఉందని అన్నారు. పుస్తకాలు ఎక్కువగా చదువుకునే అలవాటు ఉన్న వారికి మతిమరుపు కూడా రాదని తెలిపారు. 15 రోజుల పాటు జరిగిన ఈ శిక్షణలో విద్యార్థులకు అన్ని రకాల విజ్ఞానదాయక విషయాలు, ఆటపాటలు నేర్పించడం శుభపరిణామమన్నారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు కటికల ఝాన్సీ, బీసీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం సాయంత్రం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి.. శాలువాతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని.. వారికి అండగా ఉండేందుకు యువగళంతో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రను నారా లోకేష్ చేపట్టడం సంతోషకరమన్నారు. టీడీపీ కార్యకర్తలు అభిమానులలో ఉత్సాహం నింపి.. టీడీపీ అద్భుత విజయంలో కీలకపాత్ర పోషించేలా యువ గళం పాదయాత్రను యువనేత, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టడం అభినందనీయమన్నారు. కనిగిరిలో జరిగిన ఎన్నికల ఫలితాల గురించి ఇరువురూ చర్చించుకున్నారు. వెనుకబడిన కనిగిరి ప్రాంత అభివృద్ధికి సహకారం అందించాలని నారా లోకేష్‌ను డాక్టర్ ఉగ్ర కోరగా లోకేష్ సానుకూలంగా స్పందించారు. కనిగిరిని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పారు.



నారా లోకేష్‌ను సత్కరిస్తున్న డాక్టర్ ఉగ్ర

అసత్య ప్రచారాలు చేస్తే కఠినచర్యలు

బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఆధారాలు లేని అసత్య ప్రచారాలను పోస్ట్ చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని బాపట్ల డీఎస్పీ సిహెచ్.మురళీకష్ణ హెచ్చరించారు. శుక్రవారం మార్టూరు పోలీస్‌స్టేషన్‌లో అర్బన్ సీఐ ఎస్వీ రాజశేఖర్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 6న మార్టూరు సుగాలి కాలనీకి చెందిన మూడవత్ బాలానాయక్ స్థానిక పెద్ద కూరగాయల మార్కెట్ సమీపంలో రోడ్డు పక్కన కాలవలో మతిచెంది పడి ఉన్నాడు. ఆ వ్యక్తిని కొంతమంది హత్య చేశారంటూ వారి పేర్లను సోషల్‌మీడియా వేదికగా పోస్ట్ చేయడం చట్ట విరుద్ధమని అన్నారు . ఈ ఘటనను సాకుగా చేసుకొని రెండు గ్రూపుల మధ్య అల్లర్లు జరిగే అవకాశం ఉందన్నారు. పోస్టుమార్టం నివేదికలో వాస్తవాలు వెలుగు చూస్తాయని తెలిపారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదుపై ప్రమాదవశాత్తూ మృతి చెందినట్లు పోలీసులు కేసు నమోదు చేసి ఉండగా ప్రజల మనోభావాలు దెబ్బతినేలా, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించేలా.. సోషల్ మీడియాలో నిరాధారమైన వార్తలు పోస్ట్ చేసే వారిపై కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.



మాట్లాడుతున్న బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ